


**24న పిఎం కిసాన్ నిధులు విడుదల**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 363 గురువారం 20 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

ఏపీకి రూ. 608.8 కోట్లు

తెలంగాణకు రూ. 231.75 కోట్లు


2024లో ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన 5 రాష్ట్రాలకు రూ. 1554.99 కోట్లు

అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ

నిధుల మంజూరుకు ఆమోదం



ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతాది 2లో...



## వందశాతం మళ్లీ మనదే అధికారం

**బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్**

అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా2లో...

## ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా

ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం

ప్రధానిఅధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం

నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖా గుప్తా ప్రమాణం

ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు


2లో.

## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

హైదరాబాద్,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.



## ఎల్ఆర్ఎస్‌కు రాయితీ

నాలుగు సంవత్సరాల నుండిరిజిస్ట్రేషన్ కాని

ప్లాట్లకొనుగోలుదారులకు శుభవార్త

మార్చి 31వరకు 25శాతం రాయితీతోక్రమబద్ధీకరణ

నిషేధిత భూములవిషయంలో జాగ్రత్తగా ఉండాలి :

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క


2లో.

సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లే అవుట్ క్ర మబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులే టి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## తెలంగాణ కృష్ణా జలాలపై తుదివాదనలు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ నిర్వాకాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లిన తెలంగాణసీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్

21వరకుకొనసాగనున్న వాదనలు




హైదరాబాద్ ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):: ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న కృష్ణా నదీ నీటి వివాదాలపై బుధవారం న్యూఢిల్లీలో తుది వాదనలు ప్రారంభమయ్యాయి. వరుసగా మూడు రోజుల పాటు కొ నసాగనున్నాయి. కృష్ణా వాటర్ డిస్పూట్ ట్రైబ్యునల్ చై ర్మన్ జస్టిస్ బ్రిజేష్ కుమార్, సభ్యులు జస్టి స్ రాంమోహన్ రెడ్డి, జస్టిస్ ఎస్.తలపాత్ర ఎదుట తెలంగాణ తన వాదనలు ప్రారంభించింది. తెలంగాణ సీనియర్ న్యాయవా ది సీఎస్ వైద్యనాథన్ వాదనలు ప్రారంభి స్తూ కృష్ణా బేసిన్ దాని ఉపవాగుల గురించి వివరిస్తూ 1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, రాష్ట్ర సరిహద్దుల్లో వచ్చిన మార్పుల ను మ్యాప్‌ల ద్వారా ఆయన వివరిస్తూ 19 56 తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న పరిపాలనాపరమైన నిర్ణయాలను వివరిస్తూ నీరు, ఉ పాధి, ఆర్థిక అంశాలలో నాటి పాలకులు ఆంధ్ర ప్రాంతానికి అనుకూలంగా వ్యవహరించారని స మగ్రంగా వెల్లడించారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు కేటాయించిన నీటి వినియోగం చాలా తక్కువగా ఉందన్నారు.అంతర్-రాష్ట్ర నదీ జ లాల సమానమైన వాటా, సహేతుకమైన వినియోగానికి సంబంధించిన జాతీయ, అంతర్జాతీ య సూత్రాలను తెలంగాణసీనియర్ అడ్వకేట్ సీఎస్ వైద్యనాథన్ వివరించారు. గోదావరి జలాలను తరలించుకునిపోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళికను ఆయన ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువచ్చారు.ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి వాస్తవ సాగు విస్తీర్ణాన్ని తగ్గించడం ఉద్దేశం కాదని, అయితే బేసిన్‌లోని ప్రాంతాలు కనీసం ఒక్క పంటకైనా నీటి కోసం తహతహలాడుతున్నప్పుడు బయటి బేసిన్ ప్రాంతాలకు నీటిని వినియోగించుకునే విలాసాన్ని అనుమతించరాదని ఆయన సమర్పించారు.

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట



2లో.

# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ఎంపిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

(మొదటి పేజి తరువాయి)
పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# మేడిగడ్డపై ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త హత్య

భూపాలపల్లి ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ వద్ద గల టిబిజికెఎస్ ఆఫీసు ఎదురు గ ల్లీలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ సర ళ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి (40) దారుణ హత్యకు గురయ్యాడు. బుధవా రం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వె ళ్తుండగా గుర్తుతెలియని దుండగులు క త్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హ తమార్చారు. చికిత్స నిమిత్తం అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చనిపోయాడు. జిల్లా పోలీసు ఉన్నతాధికారు లు ఆసుపత్రిలో రాజలింగమూర్తి మృతదేహాన్ని పరిశీలించారు. కాగా, గుర్తుతెలియని దుండగులు రాజలింగమూర్తిని హత్య చేశారని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ నరేశ్ తెలిపారు. మృతునికి భార్య సరళ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజలింగమూర్తి హత్య ఘటన భూపాలపల్లిలో సంచలనంగా మారింది. మృతుడు సామాజిక కార్యకర్తగా పనిచేసేవాడు. పలుచోట్ల సమాచార హక్కు చట్టం కింద సమాచారం



సేకరించేవాడు.ఇదిలావుండగా, కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై మాజీ సిఎం కెసిఆర్, పలువురు మాజీ మంత్రులతో పాటు సదరు గుత్తేదారు కంపెనీలపై ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి హత్య పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.
మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై రాజలింగమూర్తి వేసిన నేపథ్యంలో మేడిగడ్డ కుంగుబాటు అంశంపై వివరణ ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీశ఼రావు, అప్పటి నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సిఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు హరిరామ్, శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత మేఘా కృష్ణారెడ్డి, ఎల్ అండ్ టి సంస్థలకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు కెసిఆర్ సహా పైన పేర్కొన్న వారే కారణమని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి గత ఏడాది సెప్టెంబర్ 5న భూపాలపల్లి మొదట మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశాడు. ఇదే సమయంలో మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై భూపాలపల్లి జిల్లా కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో కొట్టేయాలని గత ఏడాది డిసెంబర్ 23న క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే అది తమ పరిధి లేదని పేర్కొంటూ భూపాలపల్లి మేజిస్ట్రేట్ కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది.

# ఎల్ఆర్ఎస్‌కు రాయితీ

హైదరాబాద్ ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
సుదీర్ఘకాలం గా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (లే అవుట్ క్ర మబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రా యితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చే సి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సం ఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్‌కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రు లు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయి న 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్‌కు అవకాశం కల్పించారు.



వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.
ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు కేంద్రం ఫండ్

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నిధుల మంజూరును ఆమోదించింది. ఇక మొత్తం రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు రూ. 170.99 కోట్లు ఇవ్వాలని ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించింది.

# 24న పిఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):: దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

# హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

## పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న

## వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్తుల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట

ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):
ఫోన్ టాపింగ్ కేసు లో మాజీ మంత్రి హరీష్ రావు భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు హరీష్ రావును ఈ కేసులో అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వుల ను జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు హరీష్ రావును అరెస్ట్ చేయవద్దని పంజాగుట్ట పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం విచారణను మార్చి 3కు వాయిదా వేస్తున్నట్లు హైకో ర్టు వెల్లడించింది. కాగా గతంలో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో కాంగ్రెస్ నేత జి.చక్రధర్‌గౌడ్ హరీష్ రావుపై ఫిర్యాదు చేశారు. హరీష్ రావు తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను ఇంటెలి జెన్స్ విభాగం సహకారంతో ట్యాప్ చేశారని, దీని వెనుక బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న హరీష్‌రావు హస్తం ఉందని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశా రు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ఎ1గా హరీష్ రావు, ఎ2గా టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును పేర్కొ న్నారు.

# సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

## సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ బాధ్యతాయుతంగా కలిసి కట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే సైబర్ నేరాల అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ షెల్డ్ మరిన్ని కార్యక్రమాలు తీసుకురావాలని.. ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ ఏజెన్సీస్ టెలికం సిస్టం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటీపీ, ఇన్వెస్ట్మెంట్, బ్యాంక్ అకౌట్స్ హ్యాకింగ్, ఆ÷-లనైన్ ట్రజెక్షన్స్ ఫ్రెండ్స్, పేరుతో చాలా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం నింపాలని సూచించారు.

## చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తప్పవు

### - కల్లూరు ఎస్సై డి.హరిత



కల్లూరు/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కల్లూరు ఎస్సై డి.హరిత అన్నారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం బత్తుల పల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి నమ్మదగిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని పేకాటపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో బ్రాహ్మలకుంట గ్రామానికి చెందిన బానోత్ భద్రు, పోతిని వెంకటేశ్వర్ రావు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బత్తులపల్లి గ్రామానికి చెందిన మరి కొంత మంది వ్యక్తులు క్రమం తప్పకుండా పేకాట ఆడుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ సంఘటనలో కొందరు వ్యక్తులు పారిపోయారు. ఘటన స్థలంలో 6400 రూపాయల నగదు స్వాధీన పరచుకున్నట్లు వివరించారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జననేత రఘురామ్ జన్మదిన వేడుకలు



కల్లూరు/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): జనం మెచ్చిన నేత ప్రజా నాయకుడు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ్ జన్మదిన వేడుకలు బుధవారం కల్లూరు పట్టణ కేంద్రంలో ఘనంగా పురస్కరించుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజా దేవి కేక్ కట్ చేసిన అనంతరం ఎంపీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ పుల్లారావు, నోటి కృష్ణారెడ్డి, దారా రంగ, ఉబ్బన రాంబాబు, రాజబోయిన శీను, తమ్మిశెట్టి దుర్గారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, బానోతు పంతులు, తండు రాములు, బుర్రి వీరయ్య, పసుపులేటి శీను, ఆర్ఎంపి కిషోర్, ధరావత్ బాల, మట్టా రామకృష్ణ, బోల్లెపోగు రవి, వల్లెపు ఉపేందర్, ఓర్సు గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

### - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నిజామాబాద్/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సమావేశమైనారు. బుధవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గ పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అభ్యర్థుల ఎంపికపై ఎవరో చెప్పాల్సిన అవసరమే లేదు. ప్రజలు ఆలోచించారు కాబట్టే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రజలందరికీ తెలుసన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలీ వెంకటరాం నర్సింహారెడ్డి, నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గం, మండల, గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన తల్లాడ కాంగ్రెస్ నాయకులు




**తల్లాడ/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి ఏనుకూరు మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన గుత్తా అనంతరామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, అన్నారుగూడెం మాజీ విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు, తవిడిశెట్టి యుగంధర్, గుమ్మ వలరాజు, గోపాలపేట నాయకులు నున్నా చిన్న తిరుమలయ్య, ఉన్నారు.

# వెంట్రుకలు అమ్ముకుని లక్షలు దోచారు



### - వక్ఫ్ బోర్డు సీఈఓకు పిర్యాదు చేసిన స్థానికులు

#### - విచారణకు అనుమతించిన తెలంగాణ ప్రభుత్వం - రికవరీ చర్యలు చేపడతామన్న సీఈఓ


పర్వతగిరి/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా ఆదాయాన్ని దోచుకున్నారు. లక్షల రూపాయల ఆదాయాన్ని స్వాధీనం చేసుకున్నారు. వెంట్రుకల పేరుతో కొందరు కుమ్మక్కై చేస్తున్న ఆగడాలు దర్గా అభివృద్ధిని మింగేస్తున్నాయి. రెండు సంవత్సరాలుగా టెండర్ వేయకుండా కుట్ర పన్నారు. తీసిన వెంట్రుకలను అమ్మకాలు చేసి వచ్చిన ఆదాయాన్ని పంచుకుంటున్నారని ఇటీవల గ్రామస్తులు వక్ఫ్ బోర్డు హైదరాబాద్ సీఈఓకు అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దర్గా వద్ద వెంట్రుకలు అమ్ముకుని, లక్షల రూపాయలు ఘటిస్తున్నారని, జరుగుతున్న అక్రమాలపై స్థానికులు పనిగట్టుకుని హైదరాబాద్ వెళ్లి, వక్ఫ్ బోర్డు సీఈఓని కలిసి దర్గా వద్ద జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు అందజేశారు. ఇంకా చర్యలు చేపట్టకపోవడంతో ఫిర్యాదు దారులు ఆవేదన చెందుతున్నారు. అన్నారం దర్గాలో తల వెంట్రుకలను 2 సంవత్సరాల నుండి ఏ టెండర్ లేకుండా పొగుచేసిన వాటిని దొంగతనంగా అమ్మిన, కొన్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వెంట్రుకలను అమ్ముకుని సుమారు 50 లక్షల రూపాయలు నష్టం చేశారని ఆరోపిస్తున్నారు. ఏ భయం, భక్తి లేకుండా ఇన్స్పెక్టర్, సూపర్డెంట్, కళ్యాణ కట్టకు చెందిన వారు, కొందరు




ప్రైవేట్ వ్యక్తులు కలిసి వాటాల రూపంలో దర్గా సొమ్మును కాజేశారు.

### విచారణకు ప్రభుత్వం ఆదేశించింది : వక్ఫ్ బోర్డు సీఈఓ

అన్నారం దర్గా తలనీలాలను వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా అమ్ముకున్న విషయంపై తెలంగాణ ప్రభుత్వం నుండి విచారణ చేయాల్సిందిగా వారికి ఆదేశాలు వచ్చాయని పిర్యాదు దారులతో వక్ఫ్ బోర్డు సీఈఓ చెప్పినట్లు తెలుస్తోంది. ఇన్స్పెక్టర్, సూపెర్డెంట్ లను సస్పెండ్ చేస్తామని, తల వెంట్రుకలు


D: 19-02-2025
Hyderabad
CEO Wakf Board Hyderabad
Telangana
1) Jadala Krishna
Ex. Sarpanch
9440720250


పిర్యాదు చేసిన పత్రం

కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తల వెంట్రుకలు రికవరీ చేసి, బహిరంగ వేలంలోనే అమ్ముతామని వక్ఫ్ బోర్డు మహమ్మద్ అసదుల్లా సీఈఓ హామీ ఇచ్చారని అన్నారం మాజీ సర్పంచ్ కృష్ణ, లూనావత్ బిక్ష నాయక్ మాజీ ఎంపీటీసీ తెలిపారు.

## ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షునికి సన్మానం

### - శాలువాతో సన్మానించిన మండల నాయకులు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుళ్ళ రవి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుదవారం వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు చెరిపెల్లి బాబు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను గుర్తించే స్వభావం కలిగిన జననేత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన కార్యకర్తల శ్రమ వృధా కాదని చెప్పారు. జిల్లా స్థాయిలో రవికి అవకాశం ఇవ్వడమే ఎమ్మెల్యే ప్రోత్సాహానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహాసముద్రం అంటారు. గ్రామస్థాయిలో పని చేసే ప్రతి కార్యకర్త శ్రమను గుర్తించి, వారికి తగిన అవకాశాల్ని కల్పించడం కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయిలో ఇప్పటివరకు కార్యకర్తలుగా పనిచేసిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగించి, కృషిచేసిన ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధన కోసం విధిగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

### - పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తు నిర్మించుకోవాలి - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా ఆకస్మికంగా సందర్శించి,10వ, తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ పరిశీలించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టాన్ని ఇష్టంగా మార్చుకొని బాగా చదువుకుని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు కలెక్టర్ హితవు పలికారు.

ఈ సందర్భముగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల ఔన్నత్యాన్ని పెంపొందిస్తూ, ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు. పది




సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని125 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ పరిశీలించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా జిల్లాస్థాయి



అధికారులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించి, వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల బయోడైవర్సిటిని సందర్శించిన గురుకుల విద్యార్థులు

రాయపర్తి/ఫిబ్రవరి 19 (జర్నలిస్ట్ వార్త) పిఎంఎస్ హెచ్ఆర్ఐ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల విద్యార్థులు బుధవారం వరంగల్ జిల్లాలోని పాకాల బయోడైవర్సిటీ పార్క్ ని సందర్శించారు. రాయపర్తి పాఠశాల నుండి ఆర్టీసీ బస్సుల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను పాకాల సరస్సు, బయోడైవర్సిటీ పార్కుకు ఒక్కరోజు పర్యటనలో భాగంగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పార్కులోని వివిధ జాతులకు చెందిన వృక్షాలను




వాటి పేర్లను విద్యార్థులకు తెలిపారు. అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేక్ వెల్ఫేర్ సొసైటీ వారు విద్యార్థులకు వివిధ రకాల జాతులకు చెందిన పాములను చూపించి వాటి గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు పాకాల సరస్సు తోపాటు , పార్కును సందర్శించి




ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. విద్యార్థులకు చదువుతోపాటు, స్టడీ టూర్ లకు తీసుకు వెళ్లడం వల్ల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుంటారని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు.

# చిన్నారి "రచన"కు రక్షకులెవరు....?

**-అనతి కాలంలోనే అమ్మానాన్న మృతి -దయార్ధ హృదయులు దయచూపాలని వేడుకోలు**

రాయపర్తి/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త):నాడు భవిష్యత్తుకు భరోసాగా నిలవాల్సిన నాన్న.... నేడు నవ మాసాలు మోసి కానీ పెంచుతున్న అమ్మ అకాల మరణంతో ఆ చిన్నారి అనాధగా మారింది.

అనతి కాలంలోనే అమ్మానాన్నలు మృత్యు దేవత కౌగిలికి చేరడంతో తన భవిష్యత్తుకు దరిచూపే వారెవరు అంటూ ఆ చిన్నారి రోదిస్తున్న తీరు చూపరూలను సైతం కన్నీరు పెట్టిస్తున్నది. దారిద్ర్య దేవతకు నిలయంగా ఉన్న తమ కుటుంబం పైనే భగవంతుడు కక్ష కట్టాడు ఎందుకు అంటూ ఆ అనాధ బాలిక చేస్తున్న ఆర్తనాదాలు ప్రతి ఒక్కరి హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా



రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక-రాజు దంపతులకు ఒక కూతురు రచన ఉంది. రాజు టెంట్ హౌస్ లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కుటుంబ యజమాని అయిన రాజు గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురై అకాల మరణం చెందగా ఆ కుటుంబం పెద్ద దికున్ను కోల్పోయింది. రాజు అకాల మరణంతో భార్య బిడ్డలు రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో రాజు భార్య రేణుక కూలి నాలి చేసుకుంటూ కూతురు రచనను పోషించుకుంటున్నది. ఇలా జీవనం కొనసాగుతున్న నేపథ్యంలో రేణుక జీవితంలోకి మహమ్మారి రోగం టీబీ (క్షయ) వ్యాధి సోకింది. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన రేణుక టీబి తో బాధపడుతూ ఉండేది. వ్యాధి నయం చేయించు కోవడానికి డబ్బులు లేక వ్యాధితో పోరాటం చేస్తూ బుధవారం మృతి చెందగా చిన్నారి రచన అనాధగా మారింది. అమ్మ నాన్నలు మృతి చెంది అనాధగా మారిన చిన్నారిని రచనను దాతలు ఆదుకోవాలని కొత్త రాయపర్తి కాలనీవాసులు వేడుకుంటున్నారు. దయార్థ హృదయులు దయ చూపి అమ్మా నాన్నల మృతితో అనాధగా మారిన రచనకు అండగా నిలవాలని కోరుతున్నారు.

**సహాయం చేయాలనుకునే దాతలు 9550876346,9618910215** ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని కోరుకుంటున్నారు.



## తాటి చెట్టుపై నుంచి జారిపడి గీతా కార్మికుడి మృతి

పర్వతగిరి/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం కల్లెడ గ్రామానికి చెందిన ముంజాల స్వామి (48)సం: రాలు అనే గీత కార్మికుడు దినచర్యగా తాటి వనంలోకి వెళ్లారు. కల్లు గీసే ప్రయత్నంలో భాగంగా తాటి చెట్టుపైకి ఎక్కిన తరువాత ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు. ప్రమాద సంఘటన తెలిసిన సమయంలో సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులంతా కన్నీరు మున్నేరుగా విలపించారు. జీవనోపాధి కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి చోటు చేసుకుందని మాట్లాడుతున్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



రాయపర్తి/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వంగాల యాకమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిగాని రాజు,కప్పల అనిల్,గిరగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో ఎంపీ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**



కల్లూరు /ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త)::మండలలోని నారాయణపురం గ్రామంలో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఎంపి జన్మదినం ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఎంపి రామ సహాయం రఘు రామ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి, యూత్ నాయకులు యాస శ్రీకాంత్,నోటి కృష్ణారెడ్డి ,మట్టా రామకృష్ణ, బానోత్ లాల్ సింగ్,ఉబ్బన రాంబాబు,తోట సుబ్బారావు,చందునాయక్,బొల్లం ఉపేంద్ర, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కోటగుళ్లను సందర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**- మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**



గణపురం/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): గణపేశ్వరాలయం కోటగుళ్ళను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజుకి ఆశీర్వచనం, తీర్థప్రసాదాలతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోటగుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా కోటగుళ్ళు అభివృద్ధి చెందుతుందని చెప్పారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్, ఆరుముల్ల ఎల్లస్వామి, సల్వాది సురేష్, దూడపాక పున్నమ్, కొడగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువల ద్వారా పంటలకు నిరందిస్తాం



రాయపర్తి/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చొరవతో ఎస్సారెస్పీ కాలువల ద్వారా పంటపొలాలకు నిరంధిస్తామని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని ఊకల్ గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ ను ఏ ఈ సాయికిరణ్ తో క్షేత్రస్థాయిలో కాలువలను పరిశీలించారు.గ్రామంలోని నాగులకుంట లోకి నీరువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బూడిద. రవీ, పాల శ్రీనివాస్, వల్లపు కుమార్, ముడికే శ్రీశైలం, కందుకూరి వెంకటయ్య, సంకినేని శ్రీను, కందుకూరి నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన ఆంబోతు కి దహనం సంస్కారం

సత్తుపల్లి/ఫిబ్రవరి19 (జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి మండలం యాతల కుంట గ్రామ పంచాయితీ లో బుధవారం అనారోగ్యం తో మృతి చెందిన ఆంబోతు ను ట్రాక్టర్ పై ఊరి లో ఊరేగింపు చేసి అనంతరం హిందూ సంప్రదాయం బద్దం గా దహన కార్యక్రమాలు నిర్వహించారు.



# ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న వర్ధన్నపేట పోలీసులు

**- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు - వర్ధన్నపేట ఎస్సై బి.చందర్**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండల పరిధిలో ఇసుక తవ్వకాలు, రవాణాపై పోలీసులు మరింత పట్టు బిగించారు. గతంలో అప్పుడప్పుడు తవ్వకాల నిర్వాహన, రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకునేందుకు ప్రయత్నించేవారు. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, కొత్తపల్లి గ్రామాల శివారులోని ఆకేరు వాగు సమీపాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వర్ధన్నపేట పోలీసులు తవ్వకాల నిర్వాహకులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి, నిర్వహణను నిలిపివేయాలని హెచ్చరించారు. అయినప్పటికీ తప్పనిసరి పరిస్థితిల్లో అక్కడక్కడ రవాణా చేసే ప్రయత్నం జరుగుతూనే ఉందని చెప్పాలి. ఈ క్రమంలో బుధవారం వర్ధన్నపేట మండలం రాందాన్ తండా శివారులో ఆకేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన వారిని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై బి. చందర్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ సమయానికి 7 ట్రాక్టర్లతో ఇసుక తరలించే క్రమంలో వారిని పట్టుకున్నట్లు ఎస్సై ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన ట్రాక్టర్లు, డ్రైవర్లను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా అక్రమ రవాణా చేసేవారు వారి ప్రయత్నాలను మానుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుక రవాణా చేయాలని ప్రయత్నిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



### తవ్వకాల నిర్వహణ చెయ్యరాదు సరే

వరంగల్ జిల్లా పరిధిలో వివిధ మండలాల వారీగా ఇసుక రవాణా వ్యవహారం వ్యవస్థ మొత్తానికి తెలిసిందే. ఒకరిని చూసి మరొకరు అన్న చందంగా దాదాపుగా 3, 4 తరాల వారి జీవితాలు ఆకెరు వాగుకే అంకితం ఇచ్చారు. అందుబాటులో సంపాదనకు అవకాశం ఉంది అనే ఆలోచనతో అటు చదువు పైన, ఇటు ఉద్యోగాల పైన ఎలాంటి యోచన చేయకుండా వారి జీవితాలను వారే నాశనం చేసుకున్నారు. ప్రస్తుతం వారి కుటుంబాల్లో ఆర్థిక సమస్య తలెత్తకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఇసుక రవాణా చేసి తీరాల్సిందే. బ్రతుకుతెరువు కోసం ఇసుక రవాణా చేయడం వరంగల్ జిల్లాలో నిరుపేద కుటుంబాలకు జీవనోపాధిగా మారింది. అలాంటి వారిపై ప్రస్తుతం ప్రతాపం చూపించిన మాదిరిగా ఇసుక రవాణా ఒక్కసారిగా నిలిపివేశారు. తవ్వకాల నిర్వహణ చేయరాదు సరే.. కుటుంబ సభ్యులకు 3 పూటలు తిండి పెట్టాలంటే ప్రస్తుతం పని దూరమైన వారు ఉన్నఫలంగా ఏ పనులు చేయాలి? ఎవరు వారికి పని కల్పిస్తారు? వారి జీవనోపాధి సంగతి ఏంటి? ఇలా అనేక సందేహాలు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో చర్చనీయాంశంగా తయారయ్యాయి.

### గతంలో చర్చించిన అధికారులకు తెలియదా?

గత కొద్ది రోజుల క్రితం ఇలాంటి పరిస్థితి ఒకసారి వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. ఈ క్రమంలో దాదాపు నెల నుంచి రెండు నెలల సమయం వరకు తవ్వకాలు, రవాణా నిర్వహణ పూర్తిగా నిలిపివేశారు. ఈ క్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు వర్ధన్నపేట ప్రజలు పరుగులు పెట్టారు. బ్రతకడానికి బ్రతుకు దరువు, తినడానికి తిండి లేని పరిస్థితి దాపురించిందని ఎమ్మెల్యే ముందు మొరపెట్టుకున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల పరిధిలో దాదాపుగా వేలాది కుటుంబాలు ఇసుకను జీవనోపాధిగా మార్చుకొని బ్రతుకుతున్నారు. అలాంటి వారికి 3 పూటలా 5 వేళ్ళు నోటికి చేరే పరిస్థితి లేకపోయిందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. అప్పుడు వారి స్థితిగతులపై విచారించిన అధికారులకు వారి జీవన విధానం ఏ విధంగా ఉందో తెలియదా? ఇప్పుడు అలాంటి పరిస్థితి మరోసారి చోటు చేసుకుంది. ప్రస్తుతం వేలాది కుటుంబాల వారు ఉన్నఫలంగా ఏం చేయాలో తెలియని దిక్కుతోచని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది.

### జీవన విధానాన్ని మార్చేందుకు అధికారులు కృషి చేయొచ్చు కదా?

తినడానికి తిండి లేని నిరుపేద కుటుంబాల వారిపై ఉపయోగించేందుకే చట్టాలను రూపొందించిన విధంగా అధికారులు ప్రవర్తిస్తున్నారు తప్ప, ఇసుక ప్రాంతాల్లోని ప్రజలను కాపాడేందుకు అదే అధికారులు కృషి చేయొచ్చు కదా? ఎందుకు కాపాడేందుకు ప్రయత్నించడం లేదని ప్రజా సంఘాల వారు ప్రశ్నిస్తున్నారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో వివిధ శాఖల వారీగా ఏజెన్సీలవారు ఉద్యోగాలు ఇస్తున్నారు. అలాంటి ఏజెన్సీల వారితో జిల్లాస్థాయి అధికారులు, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించి, ఇసుక రవాణా ప్రాంతాలకు చెందిన వారి జీవితాలను దారి మళ్లించేందుకు కృషి చేయొచ్చు కదా? ఎందుకు చేయలేకపోతున్నారు? వేలాది కుటుంబాలకు జీవనోపాధి ఒకేసారి కల్పించడం వీలు కకపోతే పర్వాలేదు. కొద్ది కొద్దిగా సమయం తీసుకుని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో వారిని నియమాకం చేసి, తవ్వకాల నిర్వహణకు అడ్డుకట్ట వేస్తే ఎలాంటి సమస్య ఉండదు. 1 కాదు 2 కాదు వేలాది కుటుంబాలు ఒక్కసారిగా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడితే వారు ఏం చేయాలన్న విషయం వరంగల్ జిల్లాలో ప్రశ్నార్థకమైంది.

# బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గణపురం/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని మాధవరావుపల్లి కాలనీలో గత 2 రోజులుగా శ్రీలక్ష్మి, భూలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. బుధవారం ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీలక్ష్మి, భూలక్ష్మి(బొడ్రాయి) పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# స్వరాజ్యం నెలకొల్పిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి

## - నివాళులు అర్పించిన శివాజీ సేన జిల్లా అధ్యక్షులు జంజర్ల సురేష్




భూపాలపల్లి/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా పురస్కరించారు. శివాజీ సేన జిల్లా అధ్యక్షులు జంజర్ల సురేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంజర్ల సురేష్ మాట్లాడుతూ సమస్త హిందూ జాతి ఆత్మ చైతన్యానికి పరితపిస్తూ జన్మించిన భరతమాత పుత్రుడు చత్రపతి శివాజీ అన్నారు. తన మాతృభూమి, తన ప్రజలను విదేశీ దురాక్రమణం నుండి విముక్తి చేసి, స్వరాజ్యం నెలకొల్పిన గొప్ప మరాఠా యోధుడని కొనియాడారు. మొగలుల దుర్మార్గాలకు గురైనా వారి కబంధ హస్తాలతో చిక్కి నలిగిపోతున్న హిందువుల రక్షణ కోసం అవతరించిన మహా పురుషుడు శివాజీ అన్నారు. హైందవులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొంటూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వ్యక్తి అన్నారు. అన్ని మతాల వారిని సమానంగా ఆదరించి, పాలన సంస్కరణలు ప్రారంభించి, మహిళకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన పరిపాలన దక్షకుడు అన్నారు. శివాజీ వ్యక్తిత్వాన్ని విశిష్ట గుణాలను కీర్తిస్తూ, బ్రిటిష్ మిలిటరీ సెక్రెటరీ శివాజీకి మరొక ఐదు ఏళ్ళు బతికి ఉంటే భరతావనిలో ఆంగ్లేయులు ఆక్రమించలేకపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన రాష్ట్ర నాయకులు తాటికంటి రవికుమార్, భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి, ఓబీసీ నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, బిజెపి నాయకులు మునిందర్, వంశీ, మధుకర్, కిరణ్, శ్రీధర్, శంకర్, అశోక్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులను కలిసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర




భూపాలపల్లి/ ఫిబ్రవరి19 (జర్నలిస్ట్ వార్త): గణపురం మండలం మాధవరావుపల్లి గ్రామంలో బొడ్రాయి వేడుకలకు హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ సభ్యులను మార్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు నూతన కమిటీ సభ్యులకు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ సంక్షేమం కోసం నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే సన్మానించిన వారిలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, సంయుక్త కార్యదర్శి కడపాక రవి, కోశాధికారి శేఖర్ నాని, ఈసి మెంబెర్ కె.దేవేందర్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యం సహకరించట్లేదని సింగరేణి ఉద్యోగి మృతి

గణపురం/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):

ఉద్యోగం చేయడానికి ఆరోగ్యం సహకరించట్లేదని సింగరేణి ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింగరేణి ఉద్యోగం చేస్తూ, అనారోగ్య కారణాల వల్ల తన శరీరం సహకరించట్లేదని మృతుడు గసిగంటి తిరుపతి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పలుమార్లు తన శరీరం సహకరించడం లేదని, ఉద్యోగం చేయలేకపోతున్నానని తన భార్య మౌనికతో చెప్పేవారు. అనారోగ్య కారణాల వల్ల జీవితం మీద విరక్తి చెందిన ఆయన తన ఇంట్లోని ఫ్యాన్ కి ఉరి వేసుకొని మరణించినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):

వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వడ గాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి వైద్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, గత సంవత్సరం దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. లేబర్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డీవో, రెవెన్యూ ఆధ్వర్యంలోఎండ తీవ్రతను ఎదుర్కొనే వల్నరబుల్ ప్రజల వివరాలు సేకరించాలని, అధికంగా ఎండలో పనిచేసే వృత్తుల వారీగా ఆ వివరాలు ఉండాలన్నారు. నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలి, ఉపాధి హామీ కూలీలు, పారిశుద్ధ్య కార్మికుల వివరాలు సేకరించాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగిలే హై రిస్క్ ఏరియాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట అవసరమైన నీడ, కూలీలకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల క్రింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్, ప్రతి తహసిల్దార్, మున్సిపల్, ఎంపిడిఓ కార్యాలయాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి బస్ స్టాప్, రైల్వే స్టేషన్ వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని, వీరి వద్ద, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అధికారుల వద్ద కూడా ఓఆర్ఎస్ ప్యాకేట్లు ఉండాలని అన్నారు.

రాబోయే వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. నగరంలో ముఖ్యమైన కూడలీలు, ఆటో స్టాండ్ ల వద్ద చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మతులు పూర్తిచేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆర్టీసీ శాఖతో మాట్లాడి బస్ డ్రైవర్లు, కండక్టర్లకు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతిరోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్ ఉండేలా చూడాలని, విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి భవనాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వడదెబ్బ నివారణకు చర్యలు చేపట్టాలని వివరించారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలి, సమీప ఆసుపత్రికి ఎలా తరలించాలి అనేదానిపై ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిపి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, అర్డిఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డిపిఓ ఆశాలత, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరువుద్దీన్, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా. కె. వెంకట నారాయణ, విద్యా శాఖ సిఎమ్ఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే వర్గీకరణ

ధర్మసాగర్/ఫిబ్రవరి19 (జర్నలిస్ట్ వార్త): ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగలి,పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దండోరా 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో సహకరించిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు,వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఎస్సీ వర్గీకరణ ఆగస్టు 1 వ తేదీ 2024 రోజున సుప్రీంకోర్టు పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లును



ప్రవేశ పెట్టి ఆమోదింప చేసినది తీర్పు వెలువడిన అర్ధ గంట సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం జరిగినది రిటైర్డ్ జడ్జ్ షమీం అక్తర్ తోఏక సభ్య కమిషన్ వేయించి సుమారు నాలుగు నెలల కాల వ్యవధిలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం జరిగినది, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో జరిగిన లోపాలను గురించి వాటిలో సరిదిద్దాల్సిన అంశాల మీద మందకృష్ణ మాదిగ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ ఇచ్చిన సలహాలు సూచనలను స్వీకరించి లోపాలను సవరిస్తానని మాదిగ, ఉపకులాల వారికి న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా దండోరా ఉద్యమ అభినందనలు త్వరలో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరు కూడా సిద్ధంగా ఉండి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎండి శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు, హనుమకొండ మనోజ్ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలుక రాజు ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కొట్టే శంకర్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే అబ్బాస్, పుట్ట నరేష్, రిపిక మహేష్,కామపాటి స్వామి, చిలుక అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో దాడికి పాల్పడ్డ దుండగులు

## - ప్రాణాలు కోల్పోయిన నాగవెల్లి రాజలింగమూర్తి



విచారిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



మృత్యువాత పడ్డ రాజలింగమూర్తి

భూపాలపల్లి/ఫిబ్రవరి19(జర్నలిస్ట్ వార్త):

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడికి చేసి ఓ వ్యక్తి ప్రాణాలు తీసిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డి కాలనీ సమీపంలో నాగవెల్లి రాజలింగమూర్తి తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తుతెలియని దుండగులు హఠాత్తుగా కత్తులతో దాడికి పాల్పడ్డారు. అతి కిరాతకంగా ఆయనను హతమార్చారని చెబుతున్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులతో పాటు సదరు, గుత్తేదారు కంపెనీలపై కేసు పెట్టిన రాజలింగమూర్తి హత్య పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన రాజలింగమూర్తి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న భూపాలపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మార్చురికి తరలించిన అనంతరం విచారణ చేపట్టినట్లు సమాచారం.

### రాజలింగమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

**: భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి పట్టణ కేంద్రంలో 15వ, వార్డు మాజీ కౌన్సిలర్ నాగవెల్లి రాజలింగమూర్తిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేసి చంపడాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే మృతుని బంధువులను ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజలింగమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడి వెనుక ఎంతటివారున్నా శిక్షించాలని అన్నారు. ఈ దాడిపై పోలీసులు సమగ్ర విచారణ చేసి, త్వరగా దోషులను గుర్తించి, శిక్షపడేలా చూడాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకునేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. ఇలా హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని ఎమ్మెల్యే సూచించారు.